07-05-2025
బుధవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

ప్రభాత

# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 223 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



## దొంగను దొంగే అంటారు

- దొంగను దొంగలాగే చూస్తారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం

జయభేరి, హైదరాబాద్, మే 6 :

నోట్ల కట్టలతో దొరికిపోయిన దొంగను దొంగే అంటారు.. దొంగను దొంగలాగే చూస్తారు రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అవమానపరిచేలా మాట్లాడిన రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.వ్యక్తిగతంగా ఎన్ని దూషణాలు, తిట్లైనా తింటాం.. అవమానాలు సహిస్తాం కానీ గత ఏడాదిన్నర కాలంగా మమ్మల్ని నోటికొచ్చిన బూతులు మాట్లాడినా చివరికి మా నాయకుడి చావును కోరుకుంటూ నికృష్టపు రోత మాటలు మాట్లాడినా మేం భరించాం. సహించాం. కోపాన్ని పంటి బిగువును దాచుకున్నాం. మమ్మల్ని ఎన్ని తిట్టినా పడుతాం కానీ.. వేల మంది త్యాగాలతో, దశాబ్దాల పోరాటల ఫలితంగా..

...మిగతాది 2 లో

## సింధూ నదీ జలాలు నిలిపివేయడంపై ప్రధాని రియాక్షన్

# మన దేశం.. మన నీళ్లు.. మన హక్కు



2 లో

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌కు భారత్ షాక్‌ల మీద షాక్‌లు ఇస్తోంది. మొట్టమొదటగా.. సింధూ నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. పాకిస్తాన్‌కు వెళ్లే సింధూ నదీ జలాలను అడ్డుకుంది. దీంతో ఇప్పటికే సాగు, తాగు నీరు లేక అల్లాడుతున్న పాక్ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్తాన్‌కు సింధూ నదీ జలాలను వెళ్లకుండా అడ్డుకుని.. ఆ దేశానికి చుక్కలు చూపించాలని భారత్ డిసైడ్ అయింది. ఈ క్రమంలోనే ఇటీవల ఉద్రిక్త పరిస్థితుల వేళ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపై తొలిసారి ప్రధాని మోదీ స్పందించారు.

## రాష్ట్రంలో అబ్దుల్ కలాం విగ్రహాలు

- వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ ఏర్పాటు చేస్తున్న విగ్రహ ఆకృతులను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

జయభేరి, అమరావతి, మే 6 :

వైబ్రంట్స్ ఆఫ్ కలాం అనే సంస్థ రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాలు ఏర్పాటు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంకు చెందిన వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ వ్యవస్థాపకులు విజయ్ కలాం నేతృత్వంలో ఈ విగ్రహాలు ఏర్పాటు అవుతున్నాయి. రాష్ట్రంలో ఏర్పాటు చేసే ఈ విగ్రహాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు చూపించేందుకు సచివాలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం విగ్రహ ఆకృతిని సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కలాం మాట్లాడుతూ...పదేళ్లుగా దేశ వ్యాప్తంగా అబ్దుల్ కలాం పేరు మీద వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 25 చోట్ల 'గ్రేట్ ఇండియన్ స్టాట్యూస్' పేరుతో 20 అడుగుల ఎత్తుతో విగ్రహాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా విజయ్ కలాంను సీఎం చంద్రబాబు అభినందించారు. భారతదేశ క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం అని, రాష్ట్రపతిగా దేశానికి అత్యున్నత సేవలు అందించారని కొనియాడారు. అబ్దుల్ కలాంతో తనకున్న అనుబంధాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, సంస్థ సభ్యులు శివ, భాస్కర్, శ్రీను, రంజిత్, శ్రీహరి, పాల్గొన్నారు.



## దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ పార్టీ



- నైతిక బాధ్యత వహించి రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి
- తెలంగాణ ఆత్మస్థైర్యం దెబ్బతినేలా రేవరేత్ వ్యాఖ్యలు
- ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రము
- మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారు
- మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైర్

జయభేరి, హైదరాబాద్, మే 6:

తెలంగాణ దివాళా తసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైరయ్యారు. తెలంగాణను దివాలా తీసిన రాష్ట్రమని సిఎం రేవంత్ రెడ్డి అనడం సరికాదని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ఆత్మస్థైర్యం దెబ్బతినేలా రేవంత్ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. ఆయన నాంపల్లిలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ.. దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ దివాళ తీసిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తాను సిఎం అని మర్చిపోయి మాట్లాడుతున్నారని ఈటల విమర్శించారు. నెలకు దాదాపు రూ.20 వేల కోట్ల ఆదాయం వస్తుంటే..

...మిగతాది 2 లో



2 లో

## గాలితో సహా ఐదుగురికి ఏడేళ్ల జైలు

- 15 ఏళ్ల తర్వాత ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తుది తీర్పు

జయభేరి, హైదరాబాద్, మే 6 :

15 ఏళ్ల తర్వాత ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తుది తీర్పును వెలువరించింది. ఈ కేసులో గాలి జనార్ధన్‌రెడ్డి సహా ఐదుగురిని దోషులుగా తేల్చింది. ఎ1గా బివి శ్రీనివాసరెడ్డి,

## దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్

2 లో



2 లో

## రాష్ట్రాన్ని పరిపాలించడం మాకు చేతకాదా..?!

▶▶ మొదటిపేజీ తరువాయి

## మన దేశం.. మన నీళ్లు.. మన హక్కు

పాకిస్తాన్‌కు సింధు నదీ జలాల నిలిపివేతపై మంగళవారం ఓ న్యూస్ ఛానల్ ప్రతినిధితో మాట్లాడిన ప్రధాని మోదీ.. గతంలో భారత జలాలు బయటి దేశాలకు వెళ్లేవని.. ఇప్పుడు మన దేశంలో ప్రవహించే నీరంతా మన దేశంలోనే ఉంటుందని స్పష్టం చేశారు. మన దేశంలో ప్రహించే నీటిని.. మన దేశ అవసరాలకే వాడుకుందామని పాకిస్తాన్‌ను ఉద్దేశించి పరోక్షంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. మన దేశంలోని జలాలను దేశీయ అవసరాలకే వినియోగిస్తామని ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ క్రమంలోనే "మన దేశం మన నీళ్లు మన హక్కు" అనే నినాదాన్ని వినిపించారు.ఇక నుంచి మన జలాలు మన దేశ అభివృద్ధికి, ప్రయోజనాలకు మాత్రమే వినియోగించబడతాయని ప్రధాని మోదీ చెప్పారు. ఆ నీటిని మనమే నిల్వ చేసుకుంటామని తేల్చి చెప్పారు. 1961లో జరిగిన సింధూ నదీ జలాల ఒప్పందం ప్రకారం.. సింధూ నదికి సంబంధించి భారత్‌కు హక్కు ఉన్న నీటిని ఇప్పటివరకు కొంతవరకు మాత్రమే భారత్ ఉపయోగించుకుంటూ వస్తోంది. కానీ ఇప్పుడు దేశ ప్రయోజనాల దృష్ట్యా పూర్తి హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఏప్రిల్ 23వ తేదీన జరిగిన కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.దీనికి సంబంధించి.. విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కీలక వ్యాఖ్యలు చేశారు. సింధు నదీ జలాల ఒప్పందం తక్షణమే నిలిపివేస్తున్నామని తేల్చి చెప్పారు. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్తాన్ మద్దతు ఇవ్వడం ఆపే వరకు ఈ నిషేధం అమలులో ఉంటుందని విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

## దీవాళా తీసింది తెలంగాణ కాదు..

దివాళ తీసిందని ఎలా అంటారని మండిపడ్డారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రమని ఆయన అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారని ఆరోపించారు. హామీలు ఇచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు శనిలా దాపురించిందని విమర్శించారు. రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా యాలని, లేదా నైతిక బాధ్యత వహించి ఉద్యోగుల డిఎ ఇవ్వాలని చెప్పారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని తెలియజేశారు. 2014 లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29 వేల కోట్లు అని తెలిపారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు అని, ఇప్పటివరకు రేవంత్ సర్కార్ చేసిన అప్పు రూ. లక్షా 30 వేల కోట్లు అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.కాగా, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు సిద్ధమవుతున్న క్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ దివాళా తీసిందని.. బయట ఒక్క రూపాయి అప్పు పుట్టడం లేదన్నారు. తెలంగాణ ప్రతినిధులను దొంగలు చూసినట్లు చూస్తున్నారని.. తనను కోసినా ఒక్క రూపాయి కూడా ఎక్కువ రాదన్నారు. వచ్చే ఆధాయం మొత్తం ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు, పించన్లకే సరిపోతుందని తేల్చి చెప్పారు. అయితే, సిఎం మాటలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.

## దొంగే అంటారు

టీఎన్జీవోలు, బుద్దిజీవుల నేతృత్వంలో రాజకీయ నాయకులు మేల్కొక ముందే.. విద్యార్థి సంఘాలు, కేసీఆర్ పోరాటం చేసి చివరకు తెలంగాణ సాధించారు. ఈ రాష్ట్ర భవిష్యత్‌కు ఒక శాపం పెట్టే విధంగా నిన్న సీఎం మాట్లాడిన దారుణమైన మాటలు ఎవైతే ఉన్నాయో.. వాటిపై కచ్చితంగా మాట్లాడాలని కేసీఆర్ ఆదేశించారని కేటీఆర్ తెలిపారు.కేసీఆర్ చెప్పిన ప్రతి మాట అక్షర సత్యమని ఇవాళ రుజువైంది..నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు చూస్తుంటే.. అత్యంత అసమర్థుడు, చేతగానివాడు, పనికిరాని దక్షత లేని పాలకుడు ఈదేశంలో ఇంకొకరు లేరని తేలిపోయింది. 420 హామీలతో అభయహస్తం పేరుతో ఇచ్చిన మేనిఫెస్టో ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం అని తేలిపోయింది. ఢిల్లీ పార్టీలను నమ్మితే 60 ఏండ్ల గోసపడ్డాం.. మళ్లీ ఆ పార్టీలను నమ్మితే మోసపోతాం అని చెప్పారు. ఆనాడు ఎన్నికల సమయంలో ఢిల్లీ పార్టీలన నమ్మితే ఆగమైతది అని కేసీఆర్ చెప్పిన ప్రతి మాట అక్షర సత్యమని ఇవాళ రుజువైంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

**ఇవాళ తెలంగాణ చేతికి చిప్ప వచ్చే పరిస్థితి..**

నన్నెవరూ నమ్ముతలేరు, అప్పు పుడతలేదు.. అపాయింట్ మెంట్ దొరకట్లేదు. దొంగను చూసినట్టు చూస్తున్నారు.. అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంత దివాళ కోరుమాటలు ఏ రాజకీయ నాయకుడు కూడా మాట్లాడలేదు. నాకు పరిపాలన చేత కాదు అని రేవంత్ రెడ్డి చేతులెత్తేశారు. దొంగను దొంగలాగానే చూస్తారు. నోట్ల కట్టలతో దొరికిపోయిన దొంగను దొంగే అంటారు. మోసగాళ్లను దొంగలే అంటారు. దొంగ చేతికి కాంగ్రెస్ పార్టీ తాళాలు ఇచ్చింది. సరిగ్గా మూడేండ్ల క్రితం రాహుల్ గాంధీ వరంగల్‌కు వచ్చి రైతు డిక్లరేషన్ పేరిట 2 లక్షల రుణమాఫీ, రైతుబంధు కింద రూ. 15 వేలకు పెంపు, కౌలురైతులకు రైతుబంధు, రైతుకూలీలకు న్యాయం చేస్తామని వ్యవసాయ డిక్లరేషన్‌లో చెప్పి మూడేండ్లు దాటింది. కానీ ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు కాలేదు. తప్పు చేసింది రాహుల్ గాంధీ.. దొంగచేతికి తాళాలు ఇచ్చి ఇవాళ తెలంగాణ చేతికి చిప్ప వచ్చే పరిస్థితి చేసింది రాహుల్ గాంధీనే. ఇందుకు ఆయనే బాధ్యుడు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎందుకు ఈ ఫ్రస్టేషన్ అని మా నాయకులంతా కలిసి మాట్లాడుకుంటూ వచ్చాం.. అధికారంలోకి వస్తామని వారు అనుకోలేదు. అడ్డగోలు హామీలు ఇచ్చారు.. ఇవాళ ఏం చేయాలో తెలుస్తలేదు. మొత్తం నాశనం చేశారు. దొంగ ఇవాళ ప్రజల నుంచి తప్పించుకోవడానికి మార్గాలను వెతుకుతూ ఆ పద్ధతుల్లో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నట్లు కనిపిస్తోందని కేటీఆర్ అన్నారు.

## గాలితో సహా ఐదుగురికి ఏడేళ్ల జైలు

ఎ2గా గాలి జనార్ధన్‌రెడ్డిలను, ఎ3గా విడి రాజగోపాల్‌ను, ఎ4గా ఒఎంసి కంపెనీని, ఎ7గా మెఫజ్ అలీఖాన్‌ను దోషులుగా నిర్ధారించింది. ఈ కేసులో గాలి జనార్ధన్ రెడ్డి సహా మిగితా వారికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. 2022లోనే ఎ6గా ఉన్న శ్రీలక్ష్మిని ఈ కేసులో నుంచి హైకోర్టు డిశ్చారి చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో ఎ9గా ఉన్న సబితా ఇంద్రరెడ్డిని నిర్దోషిగా తేల్చింది. 20042009 మధ్య గనుల మంత్రిగా సబిత పని చేశారు. ఇప్పటికే ఈ కేసులో ఎ5గా ఉన్న లింగారెడ్డి మృతి చెందారు. ఎ8 విశ్రాంత ఐఎఎస్ కృపానందంను కూడా నిర్దోషిగా కోర్టు తేల్చింది.ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మీ, గాలి జనార్దన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చింది. మొత్తంగా ఈ కేసులో 9 మందిని నిందితులుగా చేర్చింది. ఏ1గా బీవీ శ్రీనివాస రెడ్డి, ఏ2గా గాలి జనార్దన్ రెడ్డి, ఏ3గా గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్, ఏ4గా ఓఎంసీ మైనింగ్ కంపెనీ, ఏ5గా లింగారెడ్డి, ఏ6 ఐఏఎస్ శ్రీలక్ష్మీ, ఏ7గా మెఫజ్ అలీఖాన్, ఏ8గా మాజీ ఐఏఎస్ కృపానందం, ఏ9గా సబితా ఇంద్రారెడ్డి పేర్లను చేర్చింది. ఈ కేసులో భాగంగా నాంపల్లి సీబీఐ కోర్టు 219 మంది సాక్షులను విచారించింది. 3400 పత్రాలను పరిశీలించింది.

## విద్యుత్ ఘాతంతో 4 పాడి గేదెలు మృతి

✍ జయభేరి, ధర్మపురి :

జిల్లాలోని బుగ్గారం మండలం చందయ్యాపల్లెకు చెందిన పాడి గేదెలు విద్యుత్ ఘాతంతో మృతి చెందాయి.మంగళవారం ఉదయం గేదెలు మేతకోసం చిన్నాపూర్ గ్రామ శివారులోకి వెళ్లగా విద్యుత్ తీగలు తెగి కింద పడిపోవడంతో తీగలపై వెళ్తున్న చందయ్యాపల్లెకు చెందిన బియ్యాల చంద్రయ్య, గాదే లచ్చయ్య, చల్ల లచ్చయ్య, చల్ల భూమక్కలకు సంబందించిన 4 గేదెలు మృత్యువాతపడ్డాని స్థానికులు తెలిపారు. పాడి గేదెలు మృతి చెందడం పట్ల రైతులు రోదిస్తున్నారు. విద్యుత్ శాఖ పక్షాన నష్ట పరిహారం ఇప్పించాలని భాదిత రైతులు కోరుతున్నారు. సంఘటనా స్థలాన్ని వెటర్నరీ అధికారులు తిరుపతి గౌడ్, ప్రశాంత్, విద్యుత్ జూనియర్ లైన్ మెన్ గిరి, చిన్నాపూర్ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ లు సందర్శించారు.

# రాష్ట్రాన్ని పరిపాలించడం మాకు చేతకాదా..?!

**మలిదశ తెలంగాణ ఉద్యమ పోరులో ఉద్యమ బిడ్డలుగా అధికారం దక్కించుకునే అవకాశం మనకు లేదా..!? వాడు పోతే వీడు? వీడు పోతే ఇంకొకడు? మరి మనం ఎప్పుడు..!? ఇంకా మూడు సంవత్సరాలు ఉన్న ఈ తరుణంలో.... తెలంగాణ మలిదశ ఉద్యమ కారులారా, దగపడిన అన్నలారా.. ఏకంకండి...**



✍ జయభేరి, హైదరాబాద్ :

దేశ చరిత్రలో భాష సంయుక్త రాష్ట్రాలుగా ఏర్పడ్డ రాష్ట్రాలు ఉన్నాయి. అలాగే ప్రాంతీయ పార్టీలుగా ఏర్పడ్డ రాష్ట్రాలు కూడా ఉన్నాయి. అందులో మరో స్వాతంత్ర ఉద్యమాన్ని తలపించే రీతిలో తెలంగాణ ఉద్యమ చరిత్రలో మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటం మరువలేనిది.. ఎందుకు ఇప్పుడు ఈ మాట చెబుతున్నాను అంటే.. ఒకటి మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఆనాడు ఉద్యమానికి నాయకత్వం వహించింది కల్వకుంట్ల చంద్రశేఖర రావు... మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాట చరిత్రలో అందరి అనుభవాలను స్వీకరిస్తూ ప్రతి ఒక్కరి ఆలోచనను పదును పెడుతూ తనకు నచ్చిన విధంగా కేసిఆర్ మలిదశ ఉద్యమ ప్రస్థానాన్ని ముందుకు తీసుకువెళ్లాడు... ఆయనతోపాటు అడుగులు అడుగు వేసేందుకు అనేక రాజకీయ పార్టీలు తలవంచక తప్పలేదు. రాజకీయ పార్టీలే కాదు అన్ని ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు కేసిఆర్ బాటలో పయనించాయి. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయడానికి ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి తప్పలేదు. ఎందుకంటే మలిదశ తెలంగాణ ఉద్యమ చరిత్రలో నెత్తురు చిందించకుండా ప్రాణ త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం చెందింది అంటే ఎలాంటి అతిశయోక్తి లేదు.

సరే రాష్ట్రం వచ్చి 14 ఏళ్లు గడుస్తున్నాయి. 10 సంవత్సరాలు ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ కి తెలంగాణ ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. బాగానే ఉంది. ఆయన ఎమ్మెల్యేల పనితీరు తెలంగాణ సహజ వనరులను దోచుకుంటున్నారు అంటూ దొర పాలన మాదిరిగా ఉంది అంటూ కేసిఆర్ ను అభిమానించిన వల్లే కేసీఆర్ని ఓడించారు. అంటే ఇక్కడ మనం ఒకటి అర్థం చేసుకోవాలి గుండెల్లో పెట్టుకున్న నాయకుడినైనా సరే ప్రజలు ఎదురు తిరిగితే తీసి పక్కన పెడతారని వాస్తవాన్ని ఇక్కడ మనం గుర్తుపెట్టుకోవాలి.

**ఇక రెండవసారి అనగా కేసీఆర్ 10 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు.. ఎందుకు ఈ మాట చెబుతున్నాను అంటే కెసిఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటానికి ఊపిరి పోసేలా తెలంగాణ రాష్ట్ర సమితి అనే సంఘాన్ని ఏర్పాటు చేసి దాన్ని రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ చేయించుకొని జై తెలంగాణ అన్న ఒక పదంతో మలిదశ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లిన ఘనత ఆయనకు ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందే మేము అంటూ చెప్పుకొని పది సంవత్సరాలు బంగపడ్డ ప్రజలు నమ్మలేదు. అందుకే కేసిఆర్కే రెండుసార్లు ఏకచిత్రాధిపత్య అధికారాన్ని కట్టబెట్టారు. కానీ మూడవసారి అదే కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అందించారు. ఇక గత ప్రభుత్వంలో కేసీఆర్ తాను చేసిందే రాజ్యాంగం అనేలా తాను లేకపోతే తెలంగాణ లేదు అనేలా శాసనకర్తగా అధికారాన్ని చలాయిస్తే దొరపెత్తనాన్ని మెడలు వంచి గద్దె దింపారు తెలంగాణ ప్రజలు. ఇక రేవంత్ రెడ్డి సీఎంగా ప్రస్తుతం కొనసాగుతున్న తరుణంలో నన్ను కోసిన సరే ఒక్క రూపాయి కూడా లేదు అని చెప్పడం ఇప్పుడు తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి....**

ఇక్కడ ఉద్యోగ సంఘాల గొంతెమ్మ కోరికల లేకపోతే కేసీఆర్ చేసిన అప్ప అదే కాకపోతే రేవంత్ రెడ్డికి ప్రజా పాలన కొనసాగించే ఒడుపు లేకపోవడమా... అన్న ప్రశ్నలను తెలంగాణ ఉద్యమకారులుగా మలిదశ తెలంగాణ ఉద్యమ పోరులో పోరాడిన ఉద్యమ పోరులందరూ ఒక్కతాటిపైకి రావాల్సిన సమయం ఏర్పడింది.. ఇంకా మూడు సంవత్సరాల సమయం ఉంది. తొందర ఏం లేదు. కెసిఆర్ భావజాలన్నీ మనం తీసుకుందాం. కెసిఆర్ ఉద్యమ పోరాటాన్ని మనము చేద్దాం.. ఎవరు ఎన్ని మాటలు మాట్లాడినా ఎవరు ఎంత అవహేళనలు చేసినా ఎవరు కించపరిచిన ఎవరు అపహాస్యం చేసిన బాధపడాల్సిన పనిలేదు.

**ఎందుకంటే ఈ రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో చివరి వరకు పోరాడిన వారిలో నాతోపాటు మీరందరూ ఉన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాట స్ఫూర్తిని మనం తీసుకొని తెలంగాణ ఉద్యమకారుల పార్టీగా ఏర్పాటు చేసి మనం ఎందుకు తెలంగాణ రాష్ట్రాన్ని మనం పరిపాలించుకోలేము... ఒకసారి ఆలోచించండి... మనిదశ ఉద్యమం అంటూ కేసిఆర్ 10 సంవత్సరాలు పరిపాలించాడు... రాష్ట్రాన్ని మేమే ఇచ్చామంటూ ఐదు సంవత్సర కాలంలో సంవత్సరం మీద ఆరు నెలలు గడిస గాని నన్ను కోసినా ఒక్క రూపాయి కూడా లేదు అంటున్న ఈ ముఖ్యమంత్రులను మనం ఎందుకు మోయాలి... మన రాష్ట్రాన్ని పరిపాలించుకునే సత్తా మనకు లేదా.... చదువుకున్న వారమే కదా... తెలంగాణ భౌగోళిక రాజకీయ ముఖచిత్రం మనకు తెలియదా... ఈ రాష్ట్రానికి సర్వతో ముఖాభివృద్ధికి మనం సంసిద్ధులం కాలేమా.... ఆర్థిక రాజకీయ శాసనకర్తలుగా మనం ఎందుకు నిలబడకూడదు... మనకు హక్కు లేదా... ఒకసారి ఆలోచించండి రాష్ట్రం కొరకు మన బిడ్డలే కదా ప్రాణ త్యాగాలు చేసింది.**

**కెసిఆర్ కుటుంబం లోని ఎవరైనా ప్రాణ త్యాగం చేశారా లేకపోతే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్లో ఎవరైనా తెలంగాణ ఉద్యమం కోసం పోరాడారా.. మలిదశ తెలంగాణ ఉద్యమం కోసం పోరాడింది మన ఇంటి పిల్లలే మన విద్యార్థి బిడ్డలే.... వారి ఆత్మ బలిదానాలు ఫలితమే కదా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అయింది.. మరి అలాంటి తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కేసీఆర్ ఏమో ఏం పీకనీకి వచ్చావు అని రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ మాట్లాడుతాడు... రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా లేదు అప్ప కూడా పుట్టట్లేదు అని అంటాడు.**

వీళ్ళిద్దరి మాటలను పరిశీలిస్తే మన తెలంగాణ రాష్ట్రాన్ని మనం సాధించుకొని వీళ్లకు ఎందుకు అధికారం కట్టబెట్టాలి వీరు చెప్పే మాటలు ఎందుకు వినాలి... అంటే రాజకీయం మనకు చేతకాదా అధికారం మనం దక్కించుకోలేమా పరిపాలన దక్షిత మనకు తెలియదా... యూనివర్సిటీలలో పిహెచ్డీలు చేసి పట్టాలు చేత పట్టుకొని తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటంలో ముందు వరుసలో నిలబడి ఉద్యమం చేసిన బిడ్డలు రాజకీయ పార్టీగా ఏర్పడి ముందుకు రావాలి... ఇదే సరైన సమయం...ఇప్పుడు మనం ఏకం కాకపోతే జీవితంలో తెలంగాణ రాష్ట్రాన్ని మనల్ని సంక్షేమ అభివృద్ధి పథంలో ఎవ్వరూ నడపలేరు...ఎందుకంటే కెసిఆర్ జీవితాంతం ముఖ్యమంత్రిగా ఉండాలంటే విధి ఒప్పుకోదు... అలాగే వాడు పోతే వీడు వీడు పోతే ఇంకొకడు తెలంగాణ రాష్ట్ర అధికారాన్ని దక్కించుకుంటే మరి నువ్వు నేను మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో చేసిన ఉద్యమకారులు ఏం చేద్దాం... మౌనంగా కూర్చుందామా.... మన రాష్ట్రాన్ని మనం పరిపాలించుకోవడానికి ఒక్కదాటిపై నడవడానికి ఎందుకు మౌనం ఎందుకు సందేహం.... ఆలోచించండి ఈ రాష్ట్రం మనది ఈ సంపద మనది ఈ నేల మనది ఈ మట్టి మనది గాలి మనది ఈ అధికారం కూడా మనదే... మూడు సంవత్సరాల సమయం ఉన్న ఈ తరుణంలో తెలంగాణ మలిదశ ఉద్యమ సారధులు విద్యార్థులు నాయకులు నిజాయితీగా నిక్కచ్చిగా రాష్ట్రాన్ని గాడిలో పెట్టుకునేందుకు మనమే నాయకులుగా ఎదుగుదాం రాజకీయ శాసనకర్తలుగా మారుదాం... తెలంగాణ ప్రజలు మనవాళ్లే... మనల్ని తప్పకుండా ఆదరిస్తారు ఇలాంటి రంగులు మార్చే రాజకీయ నాయకులు రంగులు మార్చే భూసరవెల్లులు తెలంగాణ రాష్ట్రంలో మనకెందుకు.... తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటంలో బాగా చదువుకున్న యువకులు రాజకీయ అనుభవం కలిగిన నాయకులు ఉద్యమంలో అన్ని పోగొట్టుకొని అవకాశాలు లేక ఆవేదన పడుతున్న రాజకీయ నాయకులు అందరం ఏకతాటిపైకి వద్దాం మన తెలంగాణ రాష్ట్రాన్ని మనమే పరిపాలించుకుందాం... ఈ ఆలోచనను ఏకీభవిస్తూ నేను సైతం అంటూ వచ్చే ప్రతి వాళ్ళు 9848962799 ఈ నెంబర్కు కాల్ చేసి మీ అభిప్రాయాలను ఆలోచనలు పంచుకోండి... కలుద్దాం కూర్చుందాం మాట్లాడుదాం మన రాష్ట్రాన్ని మనమే పరిపాలించుకుందాం....

జై తెలంగాణ ! జై జై తెలంగాణ !!



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు,
రచయిత, సామాజిక ఉద్యమకారులు




✍ జయభేరి, హైదరాబాద్, మే 6:

సరిహద్దుల్లో ఏర్పడిన ఉద్రిక్తత పరిస్థితులు, ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడులు చేయడానికి రెడీ అవుతున్న సమయంలో.. దేశ ప్రజలందరిలో యుద్ధ సన్నద్ధత ఉండేలా చూసేందుకు సివిల్ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారు. ఈ సివిల్ మాక్ డ్రిల్ ఏర్పాట్లపై కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ మంగళవారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (UTలు) ప్రధాన కార్యదర్శులతో కీలకమైన సమావేశాన్ని నిర్వహించారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MHA) అన్ని రాష్ట్రాలు మరియు UTలు మే 7న సమన్వయంతో కూడిన సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించాలని ఇప్పటికే సర్క్యులర్ జారీ చేసి చేసిదంి. భారతదేశంలోని 244 జిల్లాల్లో ఈ డ్రిల్స్ జరుగుతాయి. వీటిలో చాలా వరకు యుద్ధ సమయ పరిస్థితులతో సహా వివిధ ముప్పులకు గురయ్యే పరిస్థితుల్లో ఎలా బయట పడాలో ప్రాక్టీస్ చేస్తారు.

శత్రు దాడులు లేదా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధతను అంచనా వేయడం, మెరుగుపరచడం ఈ సివిల్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం. ఈ మాక్ డ్రిల్ యుద్ధం లాంటి పరిస్థితిని కృత్రిమంగా సృష్టిస్తుంది.

సైరన్‌ల మోత, స్థానిక అత్యవసర సేవలు, సమన్వయంతో స్పందించడం వంటివి ఉంటాయి. రతికూల వాతావరణంలో తలెత్తే ఆకస్మిక పరిస్థితులకు దేశాన్ని, దాని పరిపాలనా చక్రాన్ని సిద్ధం చేయడమే ఈ సివిల్ మాక్ డ్రిల్ ఆలోచన. ఈ తరహా మాక్ డ్రిల్ దేశంలో నిర్వహించడం చాలా కాలం తర్వాత ఇదే మొదటి సారి.

1971లో చివరి సారిగా నిర్వహించారు. 1999 కార్గిల్ యుద్ధం సమయంలో కూడా అలాంటి జాతీయ స్థాయి పౌర రక్షణ డ్రిల్స్ నిర్వహించలేదు. ఈ మాక్ డ్రిల్స్ లో ప్రజాసహకారం ముఅకయం. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు, ఆరోగ్య విభాగాలు, స్థానిక పోలీసులు మరియు జిల్లా పరిపాలనలు అన్నీ ఈ కసరత్తులో పాల్గొంటాయి. బీజేపీ కార్యక్తలందరూ పాలు పంచుకోవాలని బీజేపీ పిలుపునిచ్చింది. మే 7న సివిల్—ాక్ డ్రిల్ జరుగుతుంది. ఎయిర్ సైరన్స్ ఉంటాయని పౌరులను భయపడవద్దని కోరుతున్నారు. గ్రామ స్థాయి వరకు ఈ కసరత్తు చేరేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నగరాల్లో సంపూర్ణంగా విద్యుత్ నిలిచిపోతుందని ఇదంతా ప్రాక్టీస్ లో భాగమని చెబుతున్నారు. ఈ సమావేశంలో దాడులకు అవకాశం ఉన్న జిల్లాలను మూడు కేటగిరీలుగా విభజించారు.

ప్రధాని నివాసం, త్రివిధ దళాల హెడ్ క్వార్టర్స్ ఉండడంతో కేటగిరి 1లో దేశ రాజధాని ఢిల్లీ, తారాపూర్ అణు కేంద్రం ఉన్నాయి. కేటగిరి 2లో తెలుగు రాష్ట్రాల్లోని విశాఖపట్నం, హైదరాబాద్‌లు ఉన్నాయి. రేపు మొత్తం 259 చోట్ల మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. కశ్మీర్, గుజరాత్, హిర్యాణా, అస్సాం, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అత్యధిక చోట్ల డ్రిల్స్‌కు ఏర్పాట్లు చేశారు. మెట్రోలు, రక్షణ సంస్థలు, కీలక ప్రాజెక్టుల రక్షణ పైన రేపు మాక్ డ్రిల్ జరగనుంది.

ఈ మాక్ డ్రిల్స్‌లో అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్‌సీసీ/ ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు/ పాఠశాలల విద్యార్థులను భాగస్వాముల్ని చేయనున్నారు.

శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతో పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హోంశాఖ తెలిపింది. 54 ఏండ్ల తర్వాత దేశంలో సెక్యూరిటీ మాక్‌డ్రిల్స్ నిర్వహణ కొత్తదేమీ కాదు. అదే సంవత్సరం 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసమని భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధం జరిగింది. ఆ సమయంలో పౌరుల భద్రత కోసమని అప్పటి ప్రభుత్వం యుద్ధానికి ముందు సెక్యూరిటీ మాక్ డ్రిల్‌స్‌ను నిర్వహించింది. ఇప్పుడు 54 ఏండ్ల తర్వాత మళ్లీ ప్రభుత్వం మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నది.

# జై బాపు -జై బీమ్ -జై సంవిధాన్

✍ **జయభేరి, కోదాడ :**



ఎఐసిసి అత్యంతప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై బీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నీటి పారుదల & పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎంఎల్ఏ ఉత్తమ్ పద్మావతి ఆదేశాలతో జై బాపు జై బీమ్ జై సంవిధాన్ హుజుర్ నగర్, కోదాడ నియోజక వర్గాల సమన్వయ కర్త, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య సూచనల మేరకు అనంతగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా, పాత గోల్ తండా, కొత్త గోల్ తండా, అమీనాబాద్, మొగలాయి కోట, పాలారం, క్రిష్టపురం గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో జాతి పిత మహాత్మా గాంధీ ముందుండి శాంతియుతంగా ఉద్యమించి ఆ నాటి కాంగ్రెస్ పార్టీ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యమ శక్తులను ఏకం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని అన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ, వారి కృషిని ప్రజల కి వివరించడం, నేటి బీజేపీ ప్రభుత్వం ఒక ప్రక్క రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తూ, మరో ప్రక్క రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలందరూ కి సమానంగా హక్కులు కల్పించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని ఉద్దేశించి నిండు సభలో అమిత్ షా కించ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు, మరో ప్రక్క ప్రతీ రోజు ఎస్టి, ఎస్సి, బిసిబడుగు, బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులు చేస్తూన్న సందర్భంలో రాజ్యాంగ పరిరక్షణ ద్యేయంగా ఈ యాత్ర చేస్తూ గత 13నెలలుగా రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ను ప్రత్యేకించి ఈ ప్రాంతం లో మన అభివృద్ధి ప్రధాతలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి వారి జీవితాలను ఈ ప్రాంత ప్రజలకి అంకితం చేసి వారు చేసిన అభివృద్ధి పలాలను, ఫలితాలను గ్రామ గ్రామానికి తెలియజేసీ ప్రజలందరిని ఏకం చేయడమే ఈ యాత్ర ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల ఉపాధ్యక్షులు చిలకమూడి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు డేగా కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ రామ,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, పాలరాం గ్రామ శాఖ రామకోటయ్య, బొజ్జగూడెం తండా గ్రామ శాఖ ధారావత్ సైదులు, మొగలైకోట మాజీ ఉపసర్పంచ్ వీరబాబు, పాత గోల తండా గ్రామ శాఖ బాబు, కొత్త గోల్ తండ గ్రామ శాఖ వేణు, అమీనాబాద్ గ్రామ శాఖ కోటేశ్వరరావు, కృష్ణాపురం గ్రామ శాఖ జ్ఞానేందర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, నరేష్, విక్రమ్, చంద్రరావు, నాగేశ్వరరావు, అశోక్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





## ఎన్నికల ప్రచారంల ప్రైవేటు పాఠశాలల ప్రచారం

- ప్రవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రచారం నిర్వహిస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్న అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

✍ **జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. ప్రవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రచారం నిర్వహిస్తున్న నిమ్మకు నీరేత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అయన హేచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, జమీర్ బాబా,పిల్లి పరమేష్, పంది హరికృష్ణ, మైనంపల్లి ప్రవీణ్,గణేష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## తుక్కు దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి



✍ **జయభేరి, పరవాడ:**

పరవాడ తాసిల్దార్ కార్యాలయం సమీపంలో బ్యాంక్ కాలనీ వద్ద తుక్కు దుకాణంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ తుక్కు దుకాణంలో ఈ ప్రమాదం రెండోసారి జరిగిందని అగ్నిమాపక శాఖ అనుమతులు గాని రెవెన్యూ, కార్మిక, నుండి ఏ విధమైన అనుమతులు లేవని ఇలాంటి దుకాణాల వలన ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రమైన కాలుష్యం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని గని శెట్టి ఆరోపించారు. సమగ్ర విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

# గంజాయి అక్రమ రవాణాపై పటిష్ట నిఘా

- 15 గంజాయి కేసులలో నిందుతునిగా ఉండి 05 కేసులల్లో పరారీలో ఉన్న హమ్మద్ అనే నిందుతుడు అరెస్ట్
- జిల్లాలో గంజాయి విక్రయించిన, సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం అందించండి
- జిల్లాలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై పటిష్ట నిఘా : ఎస్పీ మహేష్ బి.గితే

✍ **జయభేరి, రాజన్న సిరిసిల్ల జిల్లా:**



గంజాయి అక్రమ రవాణా కేసులో MD. హమ్మద్ (23) S/0 రఫిక్, r/o సిరిసిల్ల అనే వ్యక్తిపై జిల్లాలోని సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, తంగళ్ళపల్లి, బోయినపల్లి, చందుర్తి పోలీస్ స్టేషన్ లలో 15 కేసులు నమోదు కాగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో 04 కేసులలో, చందుర్తి పోలీస్ స్టేషన్లో 01కేసులో పరారీలో ఉండగా సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్లకి వస్తున్నాడన్న సమాచారంతో MD. హమ్మద్ పట్టణంలోని ఎల్లమ్మ చౌరస్తా వద్ద అరెస్ట్ చేసి విచారణ అనంతరం రిమాండ్ కి తరలించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు.

గంజాయి రహిత జిల్లాగా మార్చడాని జిల్లా పోలీస్ విన్నూత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలో గంజాయి విక్రయించిన, సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం RSNAB 8712656392 నంబర్ కి అందించలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ఎస్పీ వెంట సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, క్రైమ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, కానిస్టేబుల్ ఇంతియాజ్ ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలపై స్పందించని ఏసీపి సత్యభామ

- సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అసలేం జరుగుతోంది
- లంచాలు తింటూరు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులు

✍ **జయభేరి, రంగారెడ్డి :**

సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణదారులకు అడ్డంగా కొమ్ముకాస్తున్నారు అధికారులు వారి సిబ్బంది. సర్కిల్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్న పట్టించుకోకుండా అడ్డదిడ్డంగా లంచాలు తింటూ అడ్డగోలుగా అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు ఈ సర్కిల్ వారు. గత కొన్ని రోజులుగా ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా అసలు అటువైపు కన్నెత్తి చూడకుండా తమ పని లంచాలు తినడం తప్ప చర్యలు తీసుకోవడం తమ బాధ్యత కాదని వారు బల్లగుద్ది చెబుతున్నారు అంటే ఏ స్థాయిలో ఈ అధికారులు వారి సిబ్బంది రెచ్చిపోతున్నారు అర్థం చేసుకోవచ్చు. ప్రజావాణిలో ఫిర్యాదులు వచ్చిన బేకాతరు చేస్తూ అక్రమార్కుల మోచేతి నీళ్లు తాగుతూ కొమ్ముకాస్తున్నారు టౌన్ ప్లానింగ్ సోకాల్డ్ అధికారులు. ఇట్టి నిర్మాణాలపై ఏసీపీ సత్యభామ వివరణ కోరేందుకు ప్రయత్నించగా అసలు ఎలాంటి వివరణ ఇవ్వకుండా మొహం చాటేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒకవైపు హైకోర్టు ఈ లంచగొండి అధికారుల పై సీరియస్ అవుతూ అక్రమ నిర్మాణాలను సీజ్ చేయండి అని ఆదేశాలు ఇవ్వగా హైకోర్టును సైతం ధిక్కరిస్తూ తాము తీసుకున్న లంచాలకే కట్టుబడి పని చేస్తామని ఈ సర్కిల్ అధికారులు ప్రతిజ్ఞ తీసుకున్నారట. లంచమిచ్చి ఎన్ని అంతస్తులు కట్టుకున్న తమకు అవసరం లేదని ప్రజలు ఏమైపోయినా తామేం చేయలేమని లంచాలు ఇస్తే ఎంతటి నీచనికైనా ఒడిగాడుత మని బొట్టు పెట్టుకున్నారట ఈ విభాగం వారు. వీరికి కోర్టు సైతం లెక్క లేదంటే ఇక వీధి అవినీతి బాగోతం ఏ స్థాయిలో విజృంభించి శ్రుతి మించిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా కోర్టు ఆదేశాల ప్రకారం అక్రమ నిర్మాణాలను సీజ్ చేసి కొంతైనా నిజాయితీగా ఉద్యోగాలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



వాసవి కాలనీలో ప్రభుత్వ ఉద్యోగి అక్రమ నిర్మాణం

## లేడి అఘోరీపై అత్యాచారం కేసు నమోదు?

✍ **జయభేరి, హైదరాబాద్ :**

తెలుగు రాష్ట్రాల్లో లేడి అఘోరీ సంచలన సృష్టించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం, జైలులో ఉన్న అఘోరీకి మరో బిగ్ షాక్ తగిలింది. తాజాగా అఘోరీపై అత్యాచారం కేసు నమోదైంది. అఘోరీ పూజల పేరుతో కొండగట్టు ఆలయానికి తీసుకెళ్లి తనపై అత్యాచారయత్నం చేసినట్లు ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే, తన అకౌంట్ నుంచి రూ.3 లక్షలను బలవంతంగా టాన్స్ఫర్ చేసుకుందని, ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించినట్లు పేర్కొంది.



## అంబర్పేట్ ఫ్లైఓవర్ ప్రారంభించిన మంత్రి నితిన్ గడ్గరి

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

✍ **జయభేరి, ఎల్బీనగర్ :**

ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అంబర్పేట్ ఫ్లైఓవర్ను ప్రారంభించుకున్న కార్యక్రమంలో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్గరి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, GHMC మేయర్, బిజెపి కేంద్ర, రాష్ట్ర నాయకుల అందరితో కలిసి ప్రారంభించిన కార్యక్రమంలో GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొనడం జరిగింది.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



✍ **జయభేరి, షాద్నగర్ :**

భూభారతితో రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్, ఉత్తరాస్ పల్లి గ్రామాల్లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు భూ సమస్యల గురించి రైతులు ఇస్తున్న అర్జీలను స్వీకరించి వివరాలు తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలు పరిష్కరించుకునేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో రూపాయలు 6 లక్షల 30,000 రూపాయల తో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను కలెక్టర్, ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. అంతకుముందు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరిత తాసిల్దారులు రమేష్ కుమార్, జగదీశ్వర్, మండలపార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ పురుషోత్తం రెడ్డి, రాములు గౌడ్, గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



✍ **జయభేరి, ఉప్పల్ :**


తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగింది. 10 లక్షల రూపాయల నిధులతో స్నేహపురి కాలనీ డాక్టర్ సైదయ్య హాస్పిటల్ ముందు పార్క్ లోపల ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు అలాగే 50 లక్షల రూపాయల నిధులతో అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధి పనుల కొరకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRS పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ గారు, DE బాలకృష్ణ, AE కీర్తి, కాలనీ వాసులు BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల క్లాసులను పరిశీలించిన అధికారులు



✍ **జయభేరి, నల్లగొండ, మే 6 :**

నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల కోసం జరుగుతున్న క్లాసులను బోర్డు అధికారి భీమ్ సింగ్, నల్లగొండ జిల్లా డిఐఈఓ దస్రు నాయక్ మంగళవారం క్షేత్రస్థాయిలో కలిసి సందర్శించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ చామల మల్లారెడ్డి ఆధ్వర్యంలో క్లాసులను పరిశీలించి అధ్యాపకుల యాక్షన్ ప్లాన్ స్వీకరించి వారికి తగు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చామల మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాబోయే విద్యా సంవత్సరానికి కళాశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు, అదనపు సెక్షన్లు, అదనపు గ్రూపులకి కావలసిన అధ్యాపకులను అందించడానికి కమిషనర్ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ తీసుకోని, ప్రభుత్వ కళాశాలలను ప్రోత్సహిస్తు.. ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చామల మల్లారెడ్డి, అధ్యాపకులు శ్రీనివాస్, రామకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

✍ జయభేరి, సైదాపూర్ :

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి చిన్న వెంకటేశం కాంగ్రెస్ సీనియర్ నాయకులుగుండారపు శ్రీనివాస్, ఆడెపు రాజేందర్, పంజాల కొమురయ్య, యుగంధర్ రెడ్డి, చేతులమీదుగా గ్రామపంచాయతీ ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమ్ముల సాయి ప్రణీత్ వర్మకు 47,500 రూపాయలు, కోడం కిషన్ కు 17,500 రూపాయలు, మొత్తం 65,000 వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన గజ్వేల్ ఎన్ఎమ్ఆర్ నాయకులు




✍ జయభేరి, గజ్వేల్, ములుగు, మే 06 :

పటాన్చెరు ఎన్ఎమ్ఆర్ క్యాంపాఫీస్ లో నీలం మధు ముదిరాజ్ అమ్మానాన్న గార్ల వర్ధంతి సందర్భంగా నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో వారికి గజ్వేల్ ఎన్ఎమ్ఆర్ యువసేన నాయకులు కాశబోయిన శేఖర్ ముదిరాజ్ నివాళులు అర్పించారు. నీలం రాధమ్మనిర్మల్ ముదిరాజ్ గార్ల ఆశయాలను కొనసాగిస్తామని నీలం మధు అన్న ఒక గొప్ప స్థానంలో ఉండే వరకు పోరాటం చేస్తానని వారు తెలిపారు. నీలం మధు అన్నలాంటి ఒక గొప్ప నాయకుడిని మాకు మీరు ఇచ్చినందుకు మేము గర్వంగా చెప్పుకుంటున్నాం మీరు మా మధ్యలో లేకున్నా మేము మరియు ప్రజలు ఎల్లప్పుడూ మధుతో ఉంటామని మేము మాట ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, ములుగు మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జోగిని రవి ముదిరాజ్, మాణిక్యారావు పటేల్, రంజిత్ ముదిరాజ్, దేవ ముదిరాజ్, మధు ముదిరాజ్, శ్రీను ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన మండల అధ్యక్షుడిగా తిరుపతి రెడ్డి



✍ జయభేరి, వర్గల్, మే 06 :

బీజేపీ వర్గల్ మండల నూతన అధ్యక్షుడుగా బొల్లిపల్లి తిరుపతి రెడ్డిని నియమిస్తూ జిల్లా అధిష్టానం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం సిద్దిపేట జిల్లాలో 14 మండలాలకు నూతన అధ్యక్షులను పార్టీ అధిష్టానం ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వర్గల్ మండల బిజెపి అధ్యక్షుడు తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని ప్రకటించినందుకు జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వర్గల్ మండల కేంద్రంలో బిజెపి మరింత బలపడేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరీ శంకర్, ఐటీ సెల్ నాయకులు వెంకటరమణ, నేతలు సింగం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి కి సత్కారం

- గజ్వెల్ బార్ అసోసియేషన్ తరపున ఘనంగా సత్కారం



✍ జయభేరి, గజ్వేల్, మే 06 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త లయన్ వర్ధం రాజు కోడలు వర్ధం నిఖిష జడ్జిగా ఉద్యోగం పొంది గజ్వేల్ వచ్చిన సందర్భంగా జడ్జి వర్ధం నిఖిషా క్రాంతి కుమార్ దంపతులకు, గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ చెన్ రాజ్ పాండరి మరియు న్యాయవాదుల ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ తరపున , సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్త వర్ధం రాజు పెద్ద కుమారుడు క్రాంతి కుమార్ సతీమణి వర్ధం నికిషా జడ్జిగా ఉద్యోగం పొందడం సంతోషంగా ఉందని జడ్జిగా బాధ్యతలు స్వీకరించి మంచి పేరు సంపాదించాలని, గజ్వేల్ పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. అలాగే కక్షిదారులకు సత్వర న్యాయం కోసం కృషి చేయాలన్నారు. అలాగే మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు.

## తుక్కు దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

✍ జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ స్థానిక ఎమర్వో ఆఫీస్కి సమీపంలో ఉన్న తుక్కు దుకాణంలో మంగళవారం విద్యుత్ హెచ్ది లైన్లో కరెంటు తీగ తెగిపడిపోవడంతో మంటలు అంటుకొని అగ్నిప్రమాదం సంభవంచింది. హెచ్ది లైన్ కింద స్క్రాప్ షాప్ స్టాక్ ఉండడంతో భారీగామంటలు అంటుకొన్నాయి. ఈ స్క్రాప్ దుకాణం ఫార్మా కంపెనీలకు ఆనుకొని ఉండడంతో సమీప పరిశ్రమలకు సంబందించిన ఫార్మాసిటీ, అనకాపల్లి నుండి వచ్చిన ఫైర్ ఇంజన్లు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసాయి.

# ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- నియోజకవర్గంలో 800 లకు పైగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

✍ జయభేరి, గజ్వేల్, మే 06 :



రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పేదింటి పెద్దగా ఆదుకుంటూ ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తో కలిసి గజ్వేల్ సమీకృత భవనంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు.

రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి చొరవతో, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో గజ్వేల్ నియోజకవర్గంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న 800 లకు పైగా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను యుద్ధ ప్రాతిపదికన లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే చెక్కుల గడువు దగ్గర పడుతున్నందున వెంటనే లబ్ధిదారులు తమ ఖాతాలలో జమ చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ రోజుల్లో పేదింటి ఆడపిల్ల పెళ్లి చేయడం ఎంతో కష్టం కాగా, దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆడపడుచు కానుకగా కళ్యాణ లక్ష్మి నిధులు మంజూరి చేసినట్లు గుర్తు చేశారు.

అంతేగాకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరీ చేస్తుండగా, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను పేదలు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని చెప్పారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ పంట రుణమాఫీ, కుల గణన, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, భూభారతి తదితర చారిత్రాత్మక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రవీణ్, శ్రావణ్, సుఖేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, యాదగిరి, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, సమీర్, నేతలు జహీర్, జంగం రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, అజహర్, జాకీర్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ వేధింపులు భరించలేక బాలిక ఆత్మహత్య

- ఇన్స్టాలో మైనర్కు అసభ్యకరమైన మెసేజ్లు
- పోలీసులకు ఫిర్యాదు చేసినా మారని బాలుడు

✍ జయభేరి, హయత్ నగర్ :



రంగనాయకుల గుట్ట, హయత్ నగర్ కు చెందిన కనిగిరి విజయ్, తిరుపతమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు. వాళ్ళ రెండవ కూతురు మీనాక్షి, వయసు 14 సంవత్సరాలు, గవర్నమెంట్ హై స్కూల్, హయత్ నగర్ నందు 9వ తరగతి చదువుతున్నాది. గత 06 నెలల క్రితం మీనాక్షి కుక్కను తీసుకొని వాళ్ళ ఇంటికి ఎదురుగా ఉన్న పార్కులో వాకింగ్కు వెళ్లగా అక్కడ వాళ్ళ కాలనీకి చెందిన పానుబోతు రోహిత్ తండ్రి స్వామి అనే వ్యక్తి మీనాక్షి నీ ప్రేమ పేరుతో వేధించగా మీనాక్షి ఇంటికి వచ్చి రోహిత్ ప్రేమ పేరుతో తన వెంటపడి వేధిస్తున్న విషయం తన తండ్రి విజయ్ కి చెప్పగా ఇట్టి విషయం గురించి రోహిత్ తండ్రి స్వామితో మాట్లాడటానికి విజయ్, వాళ్ళ అన్న మొగులయ్య ఇద్దరం కలిసి స్వామి వాళ్ళ ఇంటికి వెళ్లి వాళ్ళ కొడుకు రోహిత్ మీనాక్షిని ప్రేమ పేరుతో వెంటపడి వేధిస్తున్న విషయం స్వామికి చెప్పగా అతను తన కొడుకును మందలించి మరల మీనాక్షి జోలికి రాకుండా చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఆ తరువాత గత కొద్ది రోజులుగా రోహిత్ తన తమ్ముడు నూతన్ ఇంస్టాగ్రామ్ అకౌంట్ ద్వారా మీనాక్షి ఇంస్టాగ్రామ్ అకౌంట్ కి తరచుగా వీడియో కాల్స్, ఎస్ఎంఎస్ చేయడం జరుగుతున్నది ఇట్టి విషయం గురించి విజయ్ తన ఫోన్ ద్వారా రోహిత్ వాళ్ళ నాన్న స్వామికి చెప్పి తన కొడుకు రోహిత్ ని మీనాక్షి జోలికి రాకుండా మందలించమని చెప్పగా స్వామి ఊరిలో ఉన్నాను అక్కడికి వచ్చిన తరువాత మాట్లాడుతానని చెప్పినాడు. కానీ ఇప్పటివరకు పిలిచి మాట్లాడలేదు. తేదీ 04 నాడు మధ్యాహ్నం 03:28 నిమిషాల సమయంలో మరల రోహిత్ తన తమ్ముడు ఇంస్టాగ్రామ్ అకౌంట్ ద్వారా మీనాక్షి ఇంస్టాగ్రామ్ అకౌంట్ కి I love you too అని ఎస్ఎంఎస్ చేయగా రోహిత్ వాళ్ళ నాన్న స్వామికి విజయ్ ఇట్టి విషయం చెప్పగా స్వామి ఆ ఎకౌంటు నా కొడుకు రోహిత్ కాకుండా వేరే వాళ్ళు చేసి ఉండవచ్చు కదా అని నిర్లక్ష్యంగా మాట్లాడడం జరిగింది. ఆ సాయంత్రం 04:30 నిమిషాలకు హాయత్నగర్ పోలీస్ స్టేషన్ లో మేము ఫిర్యాదు చేసి విజయ్ వాళ్ళ బామ్మర్ది భార్య చనిపోగా చావు గురించి విజయ్, తన భార్య తిరుపతమ్మ మానాజీపేట మహబూబ్ నగర్ కి అదే రోజు రాత్రి పిల్లల్ని ఇంటి దగ్గర ఉంచి వెళ్లడం జరిగింది. తిరిగి అనగా 05 రోజు రాత్రి 11:00 గంటలకు విజయ్, తిరుపతమ్మ ఇంటికి రాగా మీనాక్షి తన తండ్రి విజయ్ తో వాళ్ళు చావుకు వెళ్ళినప్పుడు రోహిత్ మరల ఇంటి దగ్గరకు వచ్చి తనని ప్రేమించమని లేకపోతే సంగతి చూస్తా అని బెదిరించి వెళ్ళినాడు అని చెప్పి ఏడ్చినది. రాత్రి కావటం వలన పొద్దుగాల మాట్లాడదాం చెప్పి నచ్చచెప్పి అందరూ కలసి పడుకోవటం జరిగినది. ఈరోజు మంగళవారం 06 రోజు ఉదయం తెల్లవారుజామున 04:30 నిమిషాలకు తిరుపతమ్మ డ్రింకింగ్ వాటర్ వస్తున్నాయని లేచి చూడగా తన కూతురు మీనాక్షి వాళ్ళ ఇంట్లో గల కిరాణం షాపులో రేకుల కింద ఐరన్ పైపుకు చున్నీతో ఉరి వేసుకొని కనిపించగా వెంటనే తన భర్త విజయ్ ను లేపి విషయం చెప్పగా వాళ్ళు వెళ్లి చూచే వరకు మీనాక్షి అప్పటికే చనిపోయి వేలాడుతూ ఉంది. రోహిత్ ప్రేమ పేరుతో వెంటపడుతూ, వేధిస్తూ, ఇంస్టాగ్రామ్ నందు వీడియో కాల్స్, మెసేజ్ లు చేస్తూ, ఇంటి దగ్గరికి వచ్చి ప్రేమిస్తావా లేదా అని బెదిరించడం వల్ల మీనాక్షి తీవ్ర మనస్థాపం చెంది ఉరివేసుకొని చనిపోవడం జరిగింది. కనుక మీనాక్షి మరణానికి కారణం అయినా రోహిత్, స్వామి, నూతన్ లపైచర్య తీసుకొని న్యాయం చేయగలరు అని ఫిర్యాదు చేయడం జరిగింది.



## లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

✍ జయభేరి, పరవాడ:

లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె నోటీస్ వివో ఏలు యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం పరవాడ వెలుగు ఏపీఎం రంగారావుకి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షురాలు పైడి లక్ష్మి మాట్లాడుతూ వివో ఎల్ కాల పరిమిత సర్కులర్ రద్దు చేయాలని కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలు కి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు విరమించాలని సమాన పనికి సమాన వేతన చట్టం అనేక కార్మిక చట్టాలను తొలగించడం దుర్మార్గమన్నారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక , రైతు సంఘాలు మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, రమాదేవి, ఉమా, వెంకటలక్ష్మి, విజయ, వరలక్ష్మి, నీలిమ, మనీ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఛత్రపతి సాహు మహారాజ్ వర్ధంతి వేడుకలు




- 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలి
- సామాజిక వేత్త, BC సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చత్రపతి సాహూ మహారాజ్ 100వ వర్ధంతి వేడుకలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన సామాజిక విప్లవకారుడు డా. B Rఅంబేద్కర్ ను భావిభారత భాగ్య ప్రదాతగా ప్రకటించిన రాష్ట్రానికి భారతీయ సంస్థానాల్లో సామాన్య ప్రజల కోసం అనివార్య ప్రాథమిక విద్య ప్రవేశ పెట్టిన తొలి వ్యక్తి సాహు మహారాజ్. సామాజికంగా వెనకబడిన కులాలకు తొలిసారిగా 50% ఉద్యోగాలను రిజర్వేషన్ కల్పించిన రిజర్వేషన్ పితామహుడు సమాజంలో మానవతా పరిరక్షణ కోసం బ్రాహ్మణవాదంతో నిరంతరం పోరాటం చేసిన గొప్ప యోధుడు అని కొనియాడారు. నేటి సమాజంలో అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థ ఎలక్షన్లు జరపాలి అని లేనియెడల ఎన్నికలు బహిష్కరిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వరికుప్పల శ్రీను ఆర్మీ, పున్న వెంకటేష్ నేత, రిటైర్డ్ వార్డెన్ కడారి బాలారామ్, లౌడ్య భాషా నాయక్, సింగం శ్రీను, ఎం.డి బాబా, సురకారం దశరథం గౌడ్, లక్ష్మణ్ నాయక్, పాస్టర్లు సాంసంన్, పెద్దిరాజు, పతలావత్ మహేందర్ నాయక్, జూనియర్ లెక్చరర్ నరసింహ, మహేష్, అర్జున్, లైబ్రేరియన్ శారద తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో హైడ్రా కూల్చివేతలు




✍ జయభేరి, హైదరాబాద్, మే 6:

దరాబాద్ హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది. గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్ సెంటర్ మినీ హాల్, ఫుడ్‌కోర్టులను హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. గచ్చిబౌలి సర్వే నంబర్ 124, 127లోని సుమారు 20 ఎకరాల్లో ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లేఅవుట్ వేసింది. ఇందులో 162 మంది ప్లాట్స్ కొనుగోలు చేశారు. సొసైటీ లేఅవుట్‌లో సంధ్యా కన్వెన్షన్ అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ప్లాట్లు కొనుగోలుచేసినవారు. ఇటీవల హైడ్రాకు ఫిర్యాదు చేశారు. గతంలో వేసిన లేఅవుట్ నామరూపాలు లేకుండా రోడ్లు, పార్కును కలుపుతూ సంధ్యా కన్‌స్ట్రక్షన్ పలు ఆక్రమలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా అధికారులు అనుమతులు లేని కట్టడాలను తొలగించారు. లేఅవుట్‌ను ఆక్రమించి నిర్మించిన రేకుల ఫెన్సింగ్, జీ ప్లస్ 2గా నిర్మించిన 3 ఐరన్ షడ్‌లను, మినీ హాల్‌తోపాటు వంటగదులు, రెస్ట్ రూమ్‌లను నేలమట్టం చేశారు. ఇంకా పలు నిర్మాణాలను కూల్చివేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# సమ్మె విరమణ

✍ జయభేరి, హైదరాబాద్, మే6:

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె విరమించారు. ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన చర్చలతో వారు సంతృప్తి చెందారు. సమ్మె యోచన విరమించుకుంటున్నట్లుగా ప్రకటించారు. ఇతర ఉద్యోగులు కూడా ప్రభుత్వంపై సమరమేనని ప్రకటించడంతో వారితో చర్చలు జరిపేందుకు ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఓ కమిటీని నిమించారు.ఆర్టీసీ ఉద్యోగులు ఏడో తేదీ నుంచి అంటే బుధవారం నుచి సమ్మెకు వెళ్లాలన అనుకున్నారు. తేదీ దగ్గర పడటంతో ప్రభుత్వం వారి డిమాండ్లకు ఏ మాత్రం సానుకూలంగా వ్యవహరించకపోగా కఠినంగా వ్యవహరించింది. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోని సమ్మెకు వెళ్తే సంస్థ మనుగడుకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు. అదే సమయంలో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులకు లేఖ రాసింది. ఆర్టీసీఉద్యోగుల సంక్షేమం విషయంలో ఏ మాత్రం రాజీపడబోదని హామీ ఇచ్చింది. సమ్మె పేరుతో ఉద్యోగులను బెదిరిస్తే కఠిన చర్యలు ఉంటాయని యాజమాన్యంలేఖను విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యాజమాన్యం బహిరంగ లేఖ రాసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆర్థిక పరిస్థితిపై చేసిన వ్యాఖ్యలు ఆర్టీసీ కార్మికులను ఆలోచింప చేశాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్థికపరమైన డిమాండ్లు నెరవేర్చే అవకాశం లేదని క్లారిటీ రావడంతో వారు సమ్మె ప్రతిపాదన విరమించుకున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు ఇతర ఉద్యోగులు కూడా పోరు బాట పట్టాలని డిసైడయ్యారు. దీంతో వారితో చర్చల కోసం ముగ్గురు అధికారులతో కమిటీని నియమించారు. నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్ లు ఈ కమిటీలో ఉంటారు. వీరు ఉద్యోగ సంఘం నేతలతో చర్చలు జరుపుతారు. వారి డిమాండ్లు ఏమిటో తెలుసుకుని ప్రభుత్వం ముందు ఉంచుతారు. డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మెకు వెళ్తామంటున్న ఉద్యోగా సంఘాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉద్యోగ సంఘాల నేతలు ఇక సమరమే అంటున్నారని.. ఇదేదో మనోళ్లేనా, ఇంకెవరైనా అన్నారా అని అనుకున్నానని అన్నారు. హైదరాబాద్‌లో ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన ఉద్యోగ సంఘాల నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై సమరం చేస్తామని ఉద్యోగ సంఘాల నేతలు అంటున్నారని.. ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులు మూడున్నర లక్షల మంది.. మీరు ప్రకటించిన సమరం 97 శాతం ప్రజల మీదనా అని ప్రశ్నించారు. జీతాలు రానప్పుడు కనీసం నోరు విప్పారా?.. ఇప్పుడు జీతాలు రావడం లేదని ఉద్యోగులు అడగకుండానే వేశాం కదా అని ప్రశ్నించారు. గతంలో బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉండేందుకు రిటైర్‌మెంట్ ఏజ్ పెంచారు.. మీరు దాచుకున్న సొమ్ము, బెనిఫిట్స్ రూ.9 వేల కోట్లు పెండింగ్ పెట్టారు.. ప్రజలు కష్టాల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలు సమరం అంటున్నాయి.. మీకు జీతాలు ఇస్తున్న ప్రజలే మాకు ఉద్యోగాలు ఇచ్చారు.. సమస్య ఉంటే చర్చకు రండి, చర్చిద్దాం.. ప్రజల మీద యుద్ధం చేసిన వాళ్లు ఎవరూ బాగుపడలేదు.. ప్రజల మీద యుద్ధం చేస్తారా?.. రాజకీయ నాయకుల చేతిలో పావులుగా మారకండి, ప్రజల గుండెల్లో చురకత్తులు పొడవకండి అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.



# దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి



- మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి

✍ జయభేరి, అమరావతి:

దేశంలోనే అత్యుత్తమ రాజధాని అమరావతి కాబోతోందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి మాట్లాడారు. అమరావతి పున:నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రపంచానికి ధీటైన రాజధాని నిర్మించబోతున్నాం. ఇందుకు చంద్రబాబు ప్రతిష్ట, కష్టం చాలా ఉంది. ఇందులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ల కృషి కూడా ఎనలేనిది. అమరావతి పున:నిర్మాణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అమరావతికి పూర్వ వైభవం వచ్చినట్లైంది. సభా ప్రాంగణం 'జైహో అమరావతి, జై జై అమరావతి' అనే నినాదాలతో మార్మోగింది. ప్రజలు హోరెత్తించారు. ప్రధాని మోడీ 74 పనులకు శంఖుస్థాపనలు చేయడం సంతోషదాయకం. 49 వేల కోట్లతో శంఖుస్థాపనలు చేయడం హర్షదాయకం. అమరావతి పున:నిర్మాణానికి కేంద్రం సంపూర్ణ మద్దతును అందిస్తోంది. ఇంద్రలోక రాజధాని అమరావతి అయితే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి శుభ సంకేతాలు కనిపిస్తున్నాయి.

ఈ నిర్మాణాలు రాష్ట్ర అభివృద్ధికి, వికసిత భారత్ కు బలమైన పునాదులు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు కలిసి ఈ పనులు చేయాలి, మనమే చేయాలి అని మోడీ గట్టి నినాదం ఇచ్చారు. రాజధాని పనులు ప్రారంభమైనప్పటి నుంచి జగన్, జగన్ ముఠా గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ప్రారంభమైంది.

'వేదనలో రాజ్యంవేడుకలో రాజధాని' అని అవినీతి పత్రిక సాక్షిలో రాశారు. అశేష జనవాహిని తరలివచ్చి వేడుకగా రాజధాని పున:ప్రారంభమైతే రాజ్యం వేదనలో ఉన్నట్లు ఎలా అవుతుంది? వేడుకగా జరుపుకున్నట్లే. వైసీపీ హయాంలో కేసులు, ధన ప్రాణ నష్టాలు జరిగాయి. ప్రజలు బిక్కు బిక్కు మంటూ కాలం గడిపారు. తాను మాట తప్పను, మడమ తిప్పను, విశ్వసనీయతకు, విలువలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగన్ చెప్పిన మాటలు అసెంబ్లీ రికార్డులు తిరగేస్తే తెలుస్తాయి. అమరావతికి 30 వేల ఎకరాలు కావాలని చెప్పి మాట తప్పి, మడమ తిప్పాడు. ప్రజల్ని మభ్య పెట్టారు.

సాక్షి పత్రికలో ఉన్నదాన్ని వక్రీకరించి రాస్తున్నారు. జగన్ తన హయాంలో సర్పంచులపై గొడ్డలివేటు వేశాడు. గ్రామాలలో చల్లడానికి బ్లీచింగ్ కు కూడా నిధులివ్వలేదు. కట్టడాలే మీ కట్టలేదు. 5 నియోజకవర్గాల్లో సమాన భాగంగా అమరావతిని నిర్మిస్తుంటే జగన్.. వరదలు వస్తే అమరావతి మునిగిపోతుంది, అమరావతి కాదు క్రమరావతి అన్నారు. దళిత రాజధాని అమరావతిని కుళ్లబొడిచారు. ఎస్సీ, ఎస్టీ లకు ఇచ్చే ఉచిత విద్యుత్ ను కూడా రద్దు చేశారు. వైసీపీ ఇచ్చిన వాగ్దాలను తుంగలో తొక్కింది. అసెంబ్లీ సాక్షిగా 2019 డిసెంబర్ 17న ఎక్కడో దక్షిణ ఆఫ్రికాలోని 3 రాజధానుల నమూనాను తెచ్చారు. ఇది ఫెయిల్డ్ కాన్సెప్ట్. అలాంటిదాన్ని తెరమీదకు తెచ్చి విష ప్రచారం చేస్తూ కాలం వెళ్లబుచ్చారు. జగన్ పాలనలో అంతా విధ్వంసం. కోర్ క్యాపిటల్ అమరావతిని తుంగలో తొక్కారు. అణగార్చారు. అమరావతి ప్రాంతంలో భూకంపాలొస్తాయని బురదజల్లి దుష్ప్రచారం చేశారు. అమరావతి టు పాయింట్ ఓ 17 కీలక ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేశారు. రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నేలపాడులో జి ప్లస్ 18 కోట్లతో 12 టవర్స్ తో 12 వందల అపార్టుమెంట్స్ రాబోతున్నాయి. దీనికిగాను రూ.856 కోట్లు ఇన్వెస్ట్ చేస్తారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు దాదాపు 70 శాతం పూర్తయ్యాయి. 30 శాతం అసంపూర్తిగా ఉన్నాయి. జగన్ హయాంలో హ్యాపీనెస్ భవనాలను శిధిలావస్థకు తీసుకెళ్లారు. వాటిని కూడా 450 కోట్లతో పున:నిర్మించడానికి హ్యాపీనెస్ సంస్థ ముందుకొచ్చింది. జీప్లస్ వన్ లో 72 బంగ్లాలు రాబోతున్నాయి. ఇందుకు 419 కోట్లు మంజూరు చేశారు.

అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు ఐకానిక్ భవనాలుగా తీర్చిదిద్దబోతున్నాం. అమరావతికి మిగులు భూమి 2 లక్షల కోట్లకు పైగా ఉంది. దీన్ని మనం అమరావతి నిర్మాణం చేసుకుంటూ పోతే 175 నియోజకవర్గాలను బ్రంహాండంగా అభివృద్ధి చేయొచ్చు. చంద్రబాబు రాత్రింబవళ్లు రాజధాని కోసం శ్రమిస్తున్నారు. బహుశ ఆయన పడుకునేది రోజుకి 4 గంటలు మాత్రమే. ఈ వయసులో కూడా ఆయన ఎంతో కష్టపడుతున్నారు. అందరూ అలా కష్టపడలేరు. ఆయన ఒక విజనరీ లీడర్. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు అమరావతి రాజధాని నిర్మాణానికి అందరూ కలిసి మెలసి భుజం భుజం కలిపి ముందుకెళ్లాలి. సౌత్ ఇండియాలో బెస్ట్ క్యాపిటల్ గా మారాలి. అమరావతి మహిళా రైతుల కృషి కూడా మరువలేనిది. వైసీపీ హయాంలో ప్రజలకు చెందాల్సిన వాటి గురించి ప్రజా ప్రతినిధిగా వెళ్లి అడిగితే విలువలు లేకుండా పోయేవి. కాని నేడు ఆ పరిస్థితులు లేవు. అడిగకముందే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయని ఉండవల్లి శ్రీదేవి తెలిపారు.




# తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కొత్త రాగం తీసుకున్నకవిత

- పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకున్న కవిత
- మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయి
- పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

✍ జయభేరి, హైదరాబాద్ మే 6:

తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కవిత కొత్త రాగం తీసుకున్నదని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీ భవన లో మెడియా సమావేశం లో మాట్లాడుతూ అధికారం పోయాక చాలా పెద్ద మాటలు మాట్లాడుతుంది అధికారంలో ఉండగా గుర్తుకు రాని మాటలు ఇప్పుడు మాట్లాడుతుంది . మీ నాయన సీఎం గా ఉన్నప్పుడు సామాజిక తెలంగాణ గుర్తుకు రాలేదా అధికారం పోయాక ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు. ఇప్పటికే తెలంగాణ లో రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో..సామాజిక ప్రజా పరిపాలన కొనసాగుతుంది. . స్వేచ్ఛగా గొంతు విప్పి మాట్లాడే స్వేచ్ఛ కాంగ్రెస్ ఇచ్చింది ఆ స్వేచ్ఛ లోనే నీ గొంతు కూడా మాట్లాడుతుంది . కొత్త కొత్త రాగాలు ఎంచుకుని ..నటించడం కవిత మీ కుటుంబానికి సాధ్యం మీ నాయనది నటన పాలన...కాంగ్రెస్ ది ప్రజా పాలన ఇందిరా పార్క్ లో కూర్చొని మాట్లాడుతున్నారు అంటే అది కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛ నే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే స్వేచ్ఛ కోరుకున్నారు తెలంగాణ ప్రజలు అందుకే కాంగ్రెస్ స్వేచ్ఛ ఇచ్చింది ఇందిరా పార్క్ కాదు...జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు కూడా ధర్నా చేసే స్వేచ్ఛ ఇచ్చింది ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ ఇచ్చినం ప్రజా పాలన కోరుకున్నారు.. అదీ ఇచ్చాం సామాజిక తెలంగాణ కోరుకుంది... రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కుల గణన చేసింది ప్రభుత్వం బి ఆర్ ఎస్ పాలన యాక్టింగ్.. కాంగ్రెస్ పాలన రియాల్టీ లో ఉంది బి ఆర్ ఎస్ పాలనకీ..కాంగ్రెస్ పాలనకు తేడా ఉందికొత్త సిలబస్ తో మోసానికి ప్రణాళిక లెక్క కవిత ప్లాన్ కనపడింది తెలంగాణ ప్రజలు బి ఆర్ ఎస్ నీ నమ్మే పరిస్థితిలో లేరు సీఎం రేవంత్..పదేళ్లు పరిపాలన ఇస్తారు అని అన్నట్టు ప్రజలు ఇస్తారు కాంగ్రెస్ కార్యకర్తలకు విశ్వాసం ఉంది స్వేచ్ఛ ఉండాలంటే కాంగ్రెస్ ఉండాలి అని అనుకుంటారు బి ఆర్ ఎస్ నీ అధికారంలోకి తెచ్చుకుని బందీ గా ఉండాలని కోరుకోరు కాంగ్రెస్ నీ ప్రజలు నమ్మారు..నమ్ముతూనే ఉంటారు కవిత చెప్పకనే చెప్పింది..పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకుందికవిత మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయన్నారు.




# ఆధార్ తరహాలో రైతులకు 11 అంకెలతో విశిష్ట గుర్తింపు కార్డులు

✍ జయభేరి, హైదరాబాద్ :

రైతులకు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల నమోదు ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాజెక్టు తెలంగాణలో ప్రారంభం కానుంది. మొదటగా వ్యవసాయశాఖ కార్యాలయాల్లో నమోదుకు అవకాశం కల్పించారు. త్వరలో మీ సేవ కేంద్రాల్లోనూ నమోదు చేసుకోవచ్చు. ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన పట్టాదారు పాసుపుస్తకంలోని భూయాజమాన్య వివరాల నమోదు ద్వారా రైతుకు గుర్తింపుకార్డును కేటాయిస్తారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్, పంటల బీమా, మౌలిక సదుపాయాల కల్పన సహా పలు పథకాలు అమలు చేస్తోంది. సరైన గణాంకాలు, ధ్రువీకరణలు, నమోదు వివరాలు లేక రైతులకు సకాలంలో పథకాలు అందడం లేదని కేంద్రం గుర్తించింది. ప్రస్తుతం అన్ని రాష్ట్రాలలోని భూములు, పంటల వివరాలే కేంద్రానికి అందుతున్నాయి. రైతుల వారీగా పంటల వివరాలు, ఇతరత్రా సమాచారం అందడం లేదు. వ్యవసాయ శాఖ డిజిటలీకరణకు ఇది సమస్యగా మారింది. వీటన్నింటికీ పరిష్కారంగా విశిష్ట గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక కార్డులు జారీచేయాలని నిర్ణయించింది. ఇప్పటికే 19 రాష్ట్రాలు కేంద్రంతో ఒప్పందం చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తిచేశాయి. తెలంగాణలో వాయిదా పడిన ఈ కార్యక్రమాన్ని అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ, పేరుతో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండల వ్యవసాయ అధికారులు ఎంఏవో, వ్యవసాయ విస్తరణాధికారుల ఏఈవో, కు శిక్షణ ఇచ్చింది.

విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు భూయాజమాన్య పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్, ఫోన్ నంబర్‌తో ఎంఏవో లేదా ఏఈవో వద్ద నమోదు చేసుకోవాలి. అనంతరం లబ్ధిదారుకు ఓటీపీ వస్తుంది. దాని ధ్రువీకరణ ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఈ సంఖ్యను కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్‌లో తదుపరి విడత నిధుల విడుదలకు దీనినే ప్రామాణికంగా తీసుకుంటామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది.

**రాష్ట్రంలో పథకాలకు సంబంధం లేదు:**

రైతుల విశిష్ట సంఖ్యకు రాష్ట్రంలో అమలయ్యే రైతుభరోసా, రుణమాఫీ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు.. రాష్ట్రంలో చట్టబద్ధ భూయాజమాన్య హక్కు కల్పించదని, రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలే ప్రామాణికంగా ఉంటాయని వ్యవసాయ శాఖ పేర్కొంది.

# ప్రకాశంలో భు ప్రకంపనలు



✍ జయభేరి, ఒంగోలు, మే 6:

మే 5న తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో భూకంపం సంభవించింది. ఆ మరుసటి రోజే ఆంధ్రప్రదేశ్ లో ప్రకాశం జిల్లాలో భూ ప్రకంపనలు వచ్చాయి. ప్రకాశం జిల్లా పొదిలిలో స్వల్ప భూకంపం సంభవించింది. మే 6 (మంగళవారం) ఉదయం 9.54 గంటలకు భూమి కంపించినట్లు స్థానికులు చెబుతున్నారు. దాదాపు 5 సెకన్లపాటు భూమి కంపించినట్లు తెలుస్తోంది. కొత్తూరులోని బ్యాంకు కాలనీ, రాజు ఆసుపత్రి వీధి, ఇస్లాంపేటలో భూ ప్రకంపణలు వచ్చాయి. భూమి కంపించినట్లు గుర్తించిన వారు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. తీవ్రత చాలా తక్కువ కావడంతో ఎలాంటి నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**ఏపీలో పలు జిల్లాల్లో వర్షా లు.. పిడుగులు పడతాయని వార్నింగ్**

నేడు శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లితో పాటు పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. 50 నుంచి 60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని.. ప్రజలు హోర్డింగ్స్ పక్కన, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు దగ్గర, వాటి కింద తలదాచుకునేందుకు వెళ్లొద్దని సూచించారు. అలాగే విశాఖపట్నం, తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, అనంతపురం, వైఎస్సార్, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు.ఓవైపు వర్షాలు, కొన్నిచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాలో ఎండలు దంచి కొడుతున్నాయి. మంగళవారం నాడు గరిష్ట ఉష్ణోగ్రతలు 41 నుంచి 43 డిగ్రీల మధ్య రికార్డయ్యే అవకాశం ఉందన్నారు. సోమవారం నాడు నంద్యాల జిల్లా పసుపులలో 42.5 డిగ్రీలు, వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులో 42.4 డిగ్రీలు, పల్నాడు జిల్లా రావిపాడులో 42.1 డిగ్రీలు, కర్నూలు జిల్లా కలుగోట్ల 41.8 డిగ్రీల చొప్పున అధిక పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# సుజనాకు తీవ్ర గాయం

✍ జయభేరి, హైదరాబాద్, మే 6:

విజయవాడ పశ్చిమం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరికి తీవ్ర గాయమైంది. లండన్ పర్యటనకు వెళ్లిన ఆయన.. అక్కడ అక్కడున్న ఓ సూపర్ మార్కెట్ లో కిందపడిపోయినట్లు తెలుస్తోంది. సుజనా చౌదరి కుడి భుజానికి తీవ్ర గాయం కాగా.. ఎముక విరిగిపోయిందని చెబుతున్నారు. ఈ క్రమంలో సుజనా చౌదరిని సర్జరీ కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తీసుకొస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెబుతన్నారు. ఆయన్ను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చబోతున్నట్లు సమాచారం.. అక్కడ సర్జరీ చేసే అవకాశం ఉందంటున్నారు. సుజనా చౌదరికి తీవ్ర గాయమైనట్లు తెలియడంతో బీజేపీ నేతలు ఆరా తీస్తున్నారు.. సుజనా చౌదరి ఈ నెల 2న విజయవాడలోనే ఉన్నారు.. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు హాజరయ్యారు. ఆయన గన్నవరం విమానాశ్రయంలో ప్రధాని మోదీకి స్వాగతం కూడా పలికారు. 'ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి నాంది పలుకుతున్న ఈ శుభ వేళ.. ప్రారంభోత్సవ వేడుకకు విచ్చేసిన ప్రధానమంత్రి ని గన్నవరం విమానాశ్రయంలో హృదయపూర్వకంగా స్వాగతించటం చాలా సంతోషంగా ఉంది' అంటూ ట్వీట్ కూడా చేశారు. ఆ తర్వాత ఆయన లండన్ వెళ్లినట్లు తెలుస్తోంది. ఇంతలోనే అక్కడ గాయం కావడంతో హైదరాబాద్‌కు తరలిస్తున్నారట. సుజనా చౌదరి వ్యాపారవేత్తగా ఉన్నారు.. ఆ తర్వాత ఆయన తెలుగు దేశం పార్టీలో చేరారు. సుజనా చౌదరి 2010లో ఆంధ్రప్రదేశ్ నుంచి టీడీపీ తరఫున రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. సుజనా చౌదరి 2014 ఎన్డీఏ ప్రభుత్వంలో సైన్స్ & టెక్నాలజీ & ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రిగా నియమితులయ్యారు..



# బెల్లీ ఫ్యాట్‌కి.. టీ దెబ్బ


**జీవనశైలి లోపాలు.. మహిళల రూపురేఖలనూ ప్రభావితం చేస్తున్నాయి. వ్యాయామం తగ్గడం.. ఒత్తిడి పెరగడం.. సరైన నిద్ర లేకపోవడం.. అన్నీ కలిసి అమ్మాయిలను 'బెల్లీ' బారిన పడేస్తున్నాయి. అధిక కేలరీలతో కూడిన ఆహారం, జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ కూడా జత కలిసి.. నడుము చుట్టుకొలతను అమాంతం పెంచేస్తున్నాయి.**

జీవనశైలి లోపాలు.. మహిళల రూపురేఖలనూ ప్రభావితం చేస్తున్నాయి. వ్యాయామం తగ్గడం.. ఒత్తిడి పెరగడం.. సరైన నిద్ర లేకపోవడం.. అన్నీ కలిసి అమ్మాయిలను 'బెల్లీ' బారిన పడేస్తున్నాయి. అధిక కేలరీలతో కూడిన ఆహారం, జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ కూడా జత కలిసి.. నడుము చుట్టుకొలతను అమాంతం పెంచేస్తున్నాయి. రకరకాల కారణాల వల్ల బెల్లీ సమస్య ఉత్పన్నం అవుతుంది. అయితే, కారణానికి తగ్గ చిట్కా వైద్యమూ ఉందండోయ్! రకరకాల టీలు పెరిగిన పొట్టను కరిగించేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటంటే..

దేశంలో నాలుగన్నర కోట్ల మంది మహిళలు థైరాయిడ్‌తో బాధపడుతున్నారు. వీరిలో అధికశాతం మందికి పొట్ట దగ్గర కొవ్వు పేరుకుపోతుంది. ధనియాల టీ తీసుకోవడం వల్ల పొట్ట తగ్గుతుంది. ఇందులో పుష్కలంగా లభించే యాంటి ఆక్సిడెంట్లు.. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. పొట్ట దగ్గర కొవ్వు పేరుకుపోకుండా చూస్తాయి.

ప్రస్తుతం మహిళల్లో ఎక్కువగా కనిపిస్తున్న సమస్య.. పీసీఓఎస్. ఈ సమస్య ఉన్నవారిలో ఇన్సులిన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దాంతో హార్మోన్లలో తేడాలు వచ్చి.. పొట్ట పెరుగుతుంది. ఇలా వచ్చే బెల్లీని తగ్గించుకోవాలంటే.. రోజూ దాల్చిన చెక్క టీని తాగాలి. ఇది హార్మోన్లను సమతుల్యం చేస్తుంది. రక్తంలో చక్కెరను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

ఆడవాళ్లు ఎదుర్కొనే మరో సమస్య మెనోపాజ్. ఈ సమయంలో మహిళల్లో ఈస్ట్రోజెన్ లెవెల్స్ తగ్గిపోతాయి. వారి శరీరంలో అనేక మార్పులు వస్తాయి. అదే సమయంలో ఇన్సులిన్ ఉత్పత్తితోపాటు బెల్లీ ఫ్యాట్ కూడా పెరుగుతుంది. ఇలాంటి సమయంలో పుదీనాతో చేసే పిప్పర్మెంట్ టీ బాగా హెల్ప్ చేస్తుంది. ఇందులో ఉండే యాంటి ఆక్సిడెంట్లు కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరిచి, పొట్ట దగ్గర కొవ్వు పెరగకుండా రక్షణ కల్పిస్తాయి.






# వాంఖడేలో వాన..
## గుజరాత్ ఇన్నింగ్స్‌కు అంతరాయం

**వరుసగా రెండోమ్యాచ్‌కు వరుణుడు అంతరాయం కలిగించాడు. వాంఖడేలో గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్‌కు భారీ వర్షం అడ్డుపడింది. 14 ఓవర్ సమయంలో చినుకులు మొదలయ్యాయి. దాంతో, అంపైర్లు ఆటను నిలిపివేశారు. మైదానం సిబ్బంది పరుగున వచ్చి పిచ్‌ను పూర్తిగా ప్లాస్టిక్ కవర్లతో కప్పేశారు. ఇంకా గుజరాత్ విజయానికి 36 బంతుల్లో 49 పరుగులు కావాలి.**

ఒకవేళ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిని అనుసరించాల్సి వస్తే.. ముంబై కంటే 8 పరుగులు ఎక్కువ చేసిన గుజరాత్‌ను విజేతగా ప్రకటించే అవకాశం ఉంది. మ్యాచ్‌క వర్షం ఆటంకం కలిగించే సమయానికి కెప్టెన్ శుభ్‌మన్ గిల్(38 నాటౌట్), ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(26 నాటౌట్)లు ఆడుతున్నారు.

ముంబై నిర్దేశించిన 156 పరుగుల ఛేదనలో గుజరాత్ ఆదిలోనే ఓపెనర్ సాయి సుదర్శన్ (5) వికెట్ కోల్పోయింది. ఫామ్‌లో ఉన్న అతడిని బౌల్ట్ వెనక్కి పంపాడు. ఆ తర్వాత జోస్ బట్లర్(30) జతగా శుభ్‌మన్ గిల్(38) దంచాడు. వీళ్లిద్దరూ ముంబై బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ.. వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు రాబట్టారు. అప్పటికే మైదానంలో గాలి బలంగా వీయడం మొదలెట్టింది. దాంతో, ఇద్దరూ చకచకా సింగిల్స్ తీస్తూ రన్ రేటు తగ్గకుండా చూసుకున్నారు.

హార్దిక్ పాండ్యా ఓవర్లో రెండు నో బాల్స్, మూడు వైడ్స్ సహా 6 సమర్పించుకున్నాడు. దాంతో గుజరాత్ స్కోర్ వేగం అందుకుంది. రెండో 72 పరుగులు జోడించిన ఈ ద్వయాన్ని అశ్వని కుమార్ విడదీశాడు.

ఆ తర్వాత వచ్చిన ఇంప్యాక్ట్ ప్లేయర్ షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(26) ధనాధన్ ఆడాడు. విల్ జాక్స్ వేసిన 13వ ఓవర్లో వరుసగా 4, 4, 6 బాది 15 పరుగులు పిండుకున్నాడు. అనంతరం అశ్వనీ బౌలింగ్‌లోనూ రెచ్చిపోయిన ఈ హిట్టర్ సిక్సర్‌తో జట్టు స్కోర్ 100 దాటించాడు.

వాంఖడేలో రెచ్చిపోయే ఆడే ముంబై ఇండియన్స్ బ్యాటర్లకు గుజరాత్ బౌలర్లు ముకుతాడు వేశారు. టాపార్డర్‌లో విల్ జాక్స్(53) అర్ధ శతకంతో చెలరేగగా.. 973తో పటిష్ఠంగా ఉన్న ముంబై.. మిడిల్ ఓవర్లలో సాయి కిశోర్(234), రషీద్ ఖాన్(121)ల విజృంభణతో వరుసగా వికెట్లు కోల్పోయింది. దాంతో, ఆ జట్టు స్కోర్ 130 దాటడమే గగనం అనిపించింది.

కానీ, ఆల్‌రౌండర్ కార్బిన్ బాస్చ్(2) డెత్ ఓవర్లలో ధనాధన్ ఆడాడు. ప్రసిధ్ కృష్ణ వేసిన 20వ ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు సబాదాడు. ఆఖరి బంతికి దీపక్ చాహర్ బౌండరీ కొట్టడంతో ముంబై 8 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది.



# తెలంగాణ జరూర్ ఆనా..
## హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సందడి..

హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సందడి షురూ అయింది. మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ నెల 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానుండగా.. 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలేతో ముగియనున్నాయి.

మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ రెడీ అయింది. ప్రపంచ సుందరీమణులు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రభుత్వం సంప్రదాయబద్ధంగా స్వాగతం పలుకుతోంది. అటు.. మిస్ వరల్డ్ పోటీలపై అధికార, విపక్షాల మధ్య మాటలయుద్ధం కాక రేపుతోంది. ఈ క్రమంలో.. మంత్రి జూపల్లి కృష్ణారావు విపక్షాల విమర్శలపై స్పందించారు. తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించేందుకే మిస్ వరల్డ్ పోటీలు.. అంటూ.. అందాల పోటీలపై విపక్షాల కామెంట్స్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు కౌంటర్ ఇచ్చారు.

హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సందడి.. పెట్టుబడుల సంగతి ఎలా ఉన్నా.. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సందడి మాత్రం షురూ అయింది. మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ నెల 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానుండగా.. 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలేతో ముగియనున్నాయి. అదే రోజు విజేతను ప్రకటిస్తారు. జూన్ 2న జరిగే తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల్లో మిస్ వరల్డ్‌గా నిలిచిన సుందరీమణి పాల్గొంటారు. ఈ పోటీలకు 116 దేశాలకు చెందిన పోటీదారులు హాజరుకానున్నారు. దాంతో.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి హైదరాబాద్ హైటెక్స్ వరకూ బ్యానర్లు, కటౌట్లు కళకళలాడిపోతున్నాయి.



# చిరు – అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్ళేది అప్పుడేనా?

అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను షురూ చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజ పేరైన శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి తాజాగా ఒక అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమా షూటింగ్‌ను మే 22 నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు. అలాగే అనిల్ రావిపూడి ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్‌ను వైజాగ్‌లో రాస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి సరసన నయనతార, క్యాథరీన్ త్రెసా నటించనున్నారని సమాచారం. అలాగే, సీనియర్ నటుడు వెంకటేష్ ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

# కాపీరైట్ కేసులో ఏఆర్ రెహమాన్‌కు ఊరట..



కాపీరైట్ కేసు లో ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో రెహమాన్‌కు, 'పొన్నియిన్ సెల్వన్2' మూవీ మేకర్స్‌కు వ్యతిరేకంగా సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు స్టే విధించింది. అయితే సింగిల్ జడ్జి ఆదేశాల మేరకు 10 రోజుల్లోగా కోర్టు రిజిస్ట్రార్‌కు రూ.2 కోట్లు, పిటిషన్‌దారుకు రూ.2 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ దర్శకుడు మణిరత్నం రూపొందించిన 'పొన్నియిన్ సెల్వన్2' మూవీలోని 'వీరా రాజ వీర' పాటకు సంబంధించి కాపీరైట్ కేసు ఎదుర్కొంటున్నాడు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, భారత శాస్త్రీయ గాయకుడు ఫయాజ్ వాసిఫుద్దీన్ ఠాకూర్ 2023లో ఢిల్లీ హైకోర్టులో కాపీరైట్ పిటిషన్ దాఖలు చేశారు. 'పొన్నియిన్ సెల్వన్2' మూవీలో ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన 'వీరా రాజ వీరా' పాట తన తండ్రి నజీర్ ఫయాజుద్దీన్ ఠాకూర్, మామ జహీరుద్దీన్ ఠాకూర్‌లు స్వరపరిచిన శివస్తుతి పాట నుంచి కాపీ చేశారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ పాటను ఎక్కడా ఉపయోగించకుండా ఏఆర్ రెహమాన్, మద్రాస్ టాకీస్‌లను ఆదేశించాలని, అలాగే కాపీరైట్ చట్టం కింద తనకు పరిహారం చెల్లించాలని ఫయాజ్ వాసిఫుద్దీన్ అభ్యర్థించారు. అదే సమయంలో రెహమాన్ తరపున కూడా కౌంటర్ దాఖలైంది. ఈ పిటిషన్‌లను నిశితంగా పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు.. తన రిజిస్ట్రార్‌కు రూ.2 కోట్లు, పిటిషనర్‌కు రూ.2 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. ఇదిలావుంటే తనపై కాపీరైట్ కేసును సవాల్ చేస్తూ రెహమాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు మే 23న విచారణ చేపట్టనుంది.



# ట్రెండింగ్ బ్యూటీ..

90స్‌లో సిల్వర్ స్క్రీన్‌ను రూల్ చేసిన బాలీవుడ్ బ్యూటీ రవీనా టండన్. బంగారు బుల్లోడు, ఆకాశవీదిలో లాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా పరిచయం అయిన ఈ బ్యూటీ, నార్త్‌లో టాప్ స్టార్స్ అందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇప్పుడు ఈ బ్యూటీ వారసురాలిగా సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చారు రాషా తడాని. ఆజాద్ సినిమాతో వెండితెరకు పరిచయం అయ్యారు రాషా. అజయ్ దేవగన్ కీలక పాత్రలో నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో పర్ఫెమ్ చేయలేదు. అందుకే ఈ సినిమాతో హీరోగా పరిచయం అయిన అమన్ పేరు ఇండస్ట్రీలో ఎక్కడా వినిపించటం లేదు. ఆజాద్ హీరోను జనం పట్టించుకోకపోయినా... ఆ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రాషా తడాని మాత్రం టాక్ ఆఫ్ ది బీటౌన్‌గా మారారు. ముఖ్యంగా రాషా డ్యాన్స్ మూవ్స్‌కి ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. ఉయ్ అమ్మా పాటలో రాషా స్టెప్స్ సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఆన్ స్క్రీన్ మాత్రమే కాదు.. ఆఫ్ స్క్రీన్ కూడా రాషా జోరు నెక్ట్స్ లెవల్‌లో ఉంది. గ్లామర్ షోతో పాటు ఫ్యాషన్ ట్రెండ్స్‌లోనూ కొత్త స్టాండర్డ్స్ సెట్ చేస్తున్నారు ఈ క్యూటీ. దీంతో రాషా త్వరలోనే స్టార్ లీగ్‌లోకి ఎంట్రీ ఇవ్వటం ఖాయం అంటున్నారు ఇండస్ట్రీ జనాలు.

# అందమైన ఫోటలు..

ఏం పిల్లో ఏం పిల్లడో సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకుల మనసు దోచుకున్న చిన్నది ప్రణీత. ఈ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి సినిమాతోనే, మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక ఆ తర్వాత ఈ అమ్మడుకు వరుసగా ఆఫర్స్ అందుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. కానీ స్టార్ హీరోయిన్‌గా తన సత్తా చాటలేకపోయింది. చూడగానే ఆకట్టుకునే అమాయకు చూపుతో అభిమానులను తన మాయలో పడేసింది ఈ ముద్దుగుమ్మ .ఇక ఈ మూవీ తర్వాత అత్తారింటికి దారేది సినిమాతో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది ఈ చిన్నది. ఈ మూవీతో ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. తర్వాత పాండవులు పాండవులు తుమ్మెద, రభస, హలో గురు ప్రేమ కోసమే వంటి చిత్రాల్లో నటించింది. ప్రణీత బెంగళూరుకు చెందిన వ్యాపారవేత్త నితిన్ రాజుని 2021లో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. కాగా, వీరికి ఒక పాప, బాబు జన్మించాడు. ఇక ఎప్పుడూ ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తూ ఉండే ఈ చిన్నది దానికి సంబంధించిన ఫొటోలను నెట్టింట్లో షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ దుబాయ్ వెడ్డింగ్‌లో ఎంజాయ్ చేసిన పలు ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.





# లేడీస్ టైలర్ ' విడుదలైన 38 ఏళ్ల తర్వాత డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన కలిసి నటించడం

'మేస్ట్రో' ఇళయరాజా చాలా ఏళ్ల తర్వాత ఒక తెలుగు సినిమా ప్రచారం కోసం హైదరాబాద్ రావడం, మీడియా తో ముచ్చడించడం
'ఆస్కార్ విజేత' ఎమ్ ఎమ్ కీరవాణి తొలిసారి ఇళయరాజా సంగీత దర్శకత్వంలో పాట రాయడం
'ఎస్.పి. చరణ్ తొలిసారిగా ఇళయరాజా స్వర సారథ్యంలో పాట పాడటం
ఏనాడూ ప్రెస్ మీట్స్ లో కనపడని సుప్రసిద్ధ కళా దర్శకుడు ' పద్మశ్రీ ' తోట తరణి ఈ సినిమా టీజర్ రిలీజ్ వేడుకలో పాల్గొని మాట్లాడటం
ఇలాంటి ఎన్నో విశేషాలతో 'షష్టి పూర్తి' చిత్రం 'టాక్ ఆఫ్ ది టాలీవుడ్'గా నిలిచింది.
రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ద్వారా పవన్ ప్రభ దర్శకునిగా పరిచయ మవుతున్నారు. 'మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్' పతాకం పై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 30 న విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు పవన్ ప్రభ , రూపేష్ మాట్లాడుతూ – " ఈ సినిమాకి ఎందరో హేమాహేమీలు పని చేశారు. అభినయంలో ఆరితేరిన రాజేంద్రప్రసాద్ , అర్చన ఈ సినిమాకు మెయిన్ అస్సెట్. ఇక ఇళయరాజా స్వరాల వల్ల మా చిత్రానికి ప్రేక్షకుల్లో గొప్ప అటెన్షన్ వచ్చింది. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలు టాప్ లిస్ట్ లో ఉన్నాయి. మళ్లీ వింటేజ్ ఇళయరాజాను వింటున్నామని అందరూ ప్రశంసిస్తున్నారు.
'ఏదో ఏ జన్మలోదో ..' పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సాహిత్యం అందించడం మా అదృష్టం. రెహమాన్ రచించిన 'ఇరు కనులు కనులు కలిసి మురిసె' పాటను ఎస్పి చరణ్ , విభావరి ఆలపించారు. ఎక్కడ విన్నా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఈ పాటల కారణంగా ప్రేక్షకుల్లోనే కాకుండా, బిజినెస్ సర్కిల్స్ లో కూడా మా సినిమాపై స్పెషల్ అటెన్షన్ వచ్చింది. అలాగే ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ కి కూడా సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అవుట్ పుట్ కూడా అద్భుతంగా వచ్చింది. కచ్చితంగా ఈ సమ్మర్ కి మంచి ఫీల్ గుడ్ మూవీతో వీడ్కోలు చెప్పవచ్చు. మిగిలిన 3 పాటలను , ట్రైలర్ ను త్వరలోనే విడుదల చేస్తాం" అని తెలిపారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేష్, ఆకాంక్షా సింగ్, 'కాంతార' ఫేమ్ అచ్యుత్ కుమార్, సంజయ్ స్వరూప్, తెనాలి శకుంతల, ఆనంద చక్రపాణి, రాజ్ తిరందాసు, మురళీధర్ గౌడ్, 'చలాకి' చంటి, 'బలగం' సంజయ్, అనుపమ స్వాతి, రుహీనా, అనిల్, కెపి పాల్ రాము, మహి రెడ్డి, శ్వేతా, లత, ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, అంబరీష్ అప్పాజీ ఇందులో ప్రధాన తారాగణం.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com